WANTED REPORTERS
K24 NEWS

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ లో ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేయుటకు జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి: 9014529373

T/TG/2025/1001/6866/1155
# తెలుగు కెన్యూస్
తెలంగాణ | డిజిటల్ తెలుగు దినపత్రిక | ఆంధ్రప్రదేశ్

సంపుటి:00 సంచిక:00 బుధవారం 26-11-2026 పేజీలు:04 వెల:02

### మోడల్ బస్ స్టేషన్ల ఏర్పాటుకు
# కసరత్తులు



ప్రయాణికులకు మరింత మెరుగైన, సురక్షితమైన సేవలుందించేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా నిత్యం 5,000 మందికి పైగా ప్రయాణికుల రద్దీ ఉండే 86 ప్రధాన బస్ స్టేషన్లను ఆధునిక సౌకర్యాలతో 'మోడల్ బస్ స్టేషన్లు'గా తీర్చిదిద్దేందుకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ప్రయాణికులకు బస్సుల వేళలు, రూట్ల వివరాలు సులభంగా తెలిపేలా డిజిటల్ టైమ్‌టేబుల్ బోర్డులు, సమర్థవంతమైన పబ్లిక్ అడ్రసింగ్ (సమాచార) వ్యవస్థలు, ప్రత్యేక విచారణ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఆధునిక మౌలిక సదుపాయాల కల్పన ద్వారా ఆర్టీసీ బస్టాండ్ల రూపురేఖలను మార్చడమే లక్ష్యంగా ఈ బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించారు.తెలంగాణ వార్తలు

కెమెరాల నిఘా.. పటిష్ఠమైన భద్రతతో సేవలు

ప్రయాణికుల భద్రతను పెంపొందించడం మరియు రద్దీని సమర్థవంతంగా నియంత్రించడమే ధ్యేయంగా అన్ని ఎంపిక చేసిన బస్ స్టేషన్లలో సీసీటీవీ (జజుఎ) కెమెరాలను విరివిగా ఏర్పాటు చేస్తున్నారు. ఈ కెమెరాల ద్వారా నిఘాను పెంచడమే కాకుండా, వాటిని ప్రాంతీయ మరియు ప్రధాన కార్యాలయాలతో అనుసంధానించి బస్ స్టేషన్లలో జరుగుతున్న కార్యకలాపాలను ఎప్పటికప్పుడు ప్రత్యక్షంగా పర్యవేక్షించనున్నారు. సమర్థవంతమైన ప్రజా రవాణా వ్యవస్థ ద్వారా ప్రజలకు మరింత నాణ్యమైన, నమ్మకమైన సేవలు అందించడానికి సంస్థ కట్టుబడి ఉందని ఆర్టీసీ యాజమాన్యం స్పష్టం చేసింది.

### సిద్దిపేటలో రెండో విడత ఇందిరమ్మ
# ఇళ్ల పంపిణీ



:ప్రజాపాలనలో అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. గత ప్రభుత్వాల కాలంలో పడిన ఇబ్బందులను తొలగిస్తూ, పారదర్శకమైన విధానంలో లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. రాబోయే కాలంలో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందేలా చూస్తామని ఆయన భరోసా ఇచ్చారు.

కార్తిక మాసం స్పెషల్ బస్సులు ప్రారంభం

మూడేళ్లలో రెండు లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగానే కేవలం మూడేళ్ల వ్యవధిలోనే ఏకంగా రెండు లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. పేదల అభ్యున్నతి కోసం ప్రభుత్వం చేపడుతున్న ఇటువంటి కార్యక్రమాలు చరిత్రలో నిలిచిపోతాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై మంత్రి వివేక్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో పేదలను మోసం చేశారనీ, ఇచ్చిన హామీలను గాలికొదిలేశారని విమర్శించారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటూ ముందుకు వెళ్తోందని స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇళ్లతో పాటు రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిధిని రూ. పది లక్షలకు పెంచి పేదలకు కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి తెచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదేనని ఆయన తెలిపారు.

### 1.80 లక్షల ఎకరాల్లో
# ఫ్యూచర్ సిటీ నిర్మాణం



తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన "భారత్ ఫ్యూచర్ సిటీ" అభివృద్ధికి సంబంధించి కీలక అడుగు పడింది. అంతర్జాతీయ ప్రమాణాలతో సరికొత్త నగరాన్ని నిర్మించే లక్ష్యంతో రూపొందించిన మాస్టర్ ప్లాన్ ప్రస్తుతం సిద్ధమైంది. సింగపూర్‌కు చెందిన ప్రముఖ 'డీపీ ఆర్కిటెక్ట్స్' సంస్థ ఈ ప్రణాళికను రూపొందించింది. త్వరలో జరగనున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో ఈ మాస్టర్ ప్లాన్‌ను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

సంక్రాంతి తర్వాత రాజకీయ సునామీ.. మోదీ, కేసీఆర్‌లకు రేవంత్ రెడ్డి హెచ్చరిక!

ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా మొత్తం 7 మండలాల పరిధిలోని 71 రెవెన్యూ గ్రామాలను ఎంపిక చేశారు. దాదాపు 867 చదరపు కిలోమీటర్లు, అంటే సుమారు 1.80 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఈ మహానగరాన్ని అభివృద్ధి చేయనున్నారు. భవిష్యత్తులో రానున్న పారిశ్రామిక అవసరాలు, జనాభా పెరుగుదల, రవాణా సదుపాయాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రణాళికను రూపొందించారు. నగరం ఇష్టానుసారంగా విస్తరించకుండా ముందస్తు ప్రణాళికతో అభివృద్ధి చేయడమే దీని ప్రధాన ఉద్దేశం. ఇందులో భాగంగా వ్యవసాయ భూములు, నివాస ప్రాంతాలు, వాణిజ్య, పారిశ్రామిక జోన్లతో పాటు పర్యావరణ పరిరక్షణ ప్రాంతాలను ప్రత్యేకంగా గుర్తించారు.

జాతీయ రహదారులను అనుసంధానించే విధంగా పటిష్టమైన రోడ్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయనున్నారు. అంతర్గత రవాణాతో పాటు పరిశ్రమలకు అత్యవసరమైన లాజిస్టిక్స్ వ్యవస్థను కూడా సమన్వయం చేయనున్నారు.

### నవంబర్ 15 నుంచి హైదరాబాద్ కు
# అదనపు నీళ్లు



హైదరాబాద్ మహానగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (జలమండలి) యుద్ధప్రాతిపదికన చర్యలు ప్రారంభించింది. నగరానికి అదనంగా గోదావరి జలాలను రప్పించేందుకు సంబంధించిన పనులను వేగవంతం చేసింది. సింగూరు, మంజీరా రిజర్వాయర్లలో నీటి మట్టాలు క్రమంగా తగ్గుముఖం పడుతుండటంతో, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని అందించడంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించింది.మ్యాప్‌లు చూడండి

ఈ నెల 15వ తేదీ నాటికి ఘన్‌పూర్ ప్రాంతంలో చేపడుతున్న పైప్‌లైన్ కనెక్టివిటీ పనులను పూర్తి చేయాలని జలమండలి నిర్ణయించింది. ఈ పనులు పూర్తయితే నగరానికి ప్రతిరోజూ 40 మిలియన్ గ్యాలన్ల (40 వీ+ణ) గోదావరి జలాలు అదనంగా అందుబాటులోకి రానున్నాయి.

మూడు షిప్టుల్లో 24 గంటల పని

జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్‌రెడ్డి క్షేత్రస్థాయికి వెళ్లి పనుల తీరును పరిశీలించారు. పైప్‌లైన్ కనెక్షన్ పనులను రెండు వైపులా ఒకేసారి చేపట్టాలని సూచించారు.

పనుల్లో ఎక్కడా జాప్యం జరగకుండా రోజుకు 24 గంటల పాటు మూడు షిప్టుల్లో పని చేయాలని ఆదేశించారు.

పనుల వేగానికి అనుగుణంగా అదనపు కూలీలు, యంత్రాలు, సిబ్బందిని ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలన్నారు.

### ఏపీపీఎస్సీ గ్రూప్-2
# నోటిఫికేషన్ విడుదల

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఆూూాజ) రాష్ట్రంలోని ఉద్యోగార్థులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న గ్రూప్-2 ఉద్యోగాల భర్తీకి సంబంధించి సమగ్ర ప్రకటనను విడుదల చేసింది. ఈసారి నోటిఫికేషన్‌లో ఖాళీల సంఖ్య పెరగడం అభ్యర్థులకు శుభవార్తగా చెప్పుకోవచ్చు. తొలి దశలో 686 పోస్టులు ఉంటాయని పేర్కొనగా, తాజా ప్రకటన ప్రకారం ఆ సంఖ్య ఏకంగా 720కి చేరింది. వీటిలో 471 ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఉండగా, మరో 249 నాన్-ఎగ్జిక్యూటివ్ పోస్టులు కేటాయించారు.ఆంధ్రప్రదేశ్ వార్తలు

వివిధ విభాగాల్లో కీలక పోస్టుల భర్తీ

ఈ నోటిఫికేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వంలోని పలు కీలక శాఖల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయనున్నారు. వీటిలో ప్రధానంగా 203 డిప్యూటీ తహసీల్దార్ పోస్టులు, 176 డిప్యూటీ మండల పరిషత్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (ణఎ. వీూణూ) పోస్టులు ఉన్నాయి. వీటితో పాటు 91 సీనియర్ అకౌంటెంట్, 80 అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (ఆూూా) పోస్టులతో పాటు జూనియర్ అకౌంటెంట్, జీఎస్టీ ఆఫీసర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ వంటి అనేక ముఖ్యమైన పోస్టులు ఈ జాబితాలో ఉన్నాయి.

విద్యార్హతలు మరియు బహుళ దశల ఎంపిక విధానం

గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ (గ్రాడ్యుయేషన్) పూర్తి చేసిన అభ్యర్థులు అందరూ ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. అయితే కొన్ని ప్రత్యేక పోస్టులకు మాత్రం నిర్దిష్ట విద్యార్హత నిబంధనలు వర్తిస్తాయి. ఇక ఎంపిక ప్రక్రియ విషయానికి వస్తే, అభ్యర్థులకు తొలుత స్క్రీనింగ్ టెస్ట్ (ప్రిలిమ్స్) నిర్వహిస్తారు. ఇందులో ఉత్తీర్ణులైన వారికి మెయిన్స్ పరీక్ష ఉంటుంది. ఆ తర్వాత పోస్టుల స్వభావాన్ని బట్టి కంప్యూటర్ ప్రొఫిషియెన్సీ టెస్ట్ (జూ), చివరగా ధృవపత్రాల పరిశీలన (సర్టిఫికెట్ వెరిఫికేషన్) ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది.ముఖ్యమైన తేదీలు మరియు దరఖాస్తు గడువు

ఈ నోటిఫికేషన్‌కు సంబంధించిన ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోంది. అభ్యర్థులు తమ దరఖాస్తులను సమర్పించడానికి 2026 డిసెంబర్ 11వ తేదీ రాత్రి 11:59 గంటల వరకు గడువు ఇచ్చారు. అలాగే రాత పరీక్షల షెడ్యూల్ ప్రకారం.. స్క్రీనింగ్ టెస్ట్‌ను 2027 ఫిబ్రవరి 21న ఆఫ్‌లైన్ (ఖవీ=) విధానంలో నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు.

### పీవీ సింధును కొనియాడిన
# వైఎస్ జగన్




భారత స్టార్ షట్లర్, తెలుగు తేజం పీవీ సింధుకు అరుదైన గౌరవం దక్కిన విషయం తెలిసిందే. ఆమె భారత ఒలింపిక్ సంఘం (xూూా) అథ్లెట్స్ కమిషన్ చైర్‌పర్సన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికైన 'ఎక్స్' (ట్విట్టర్) ద్వారా ప్రత్యేక సందేశాన్ని పంచుకున్నారు.

క్రీడా రంగానికి దక్కిన గొప్ప గౌరవం

ఈ అత్యున్నత పదవిని చేపట్టిన తొలి తెలుగు వ్యక్తిగా పీవీ సింధు నిలవడం రెండు తెలుగు రాష్ట్రాలకు ఎంతో గర్వకారణమని వైఎస్ జగన్ తన సందేశంలో పేర్కొన్నారు. ఇది మన ప్రాంతానికి, దేశ క్రీడా రంగానికి దక్కిన గొప్ప గౌరవమని ఆయన అభిప్రాయపడ్డారు. దేశంలోని అథ్లెట్లు మరియు క్రీడాకారుల వాణిని సింధు అత్యంత సమర్థవంతంగా వినిపిస్తారన్న పూర్తి విశ్వాసం తనకు ఉందని ఆయన తెలిపారు.

### స్థానిక ఎన్నికల విజయంతో విర్రవీగొద్దు..
# మంత్రులకు చంద్రబాబు దిశానిర్దేశం



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులకు కీలక సూచనలు చేశారు. స్థానిక ఎన్నికల్లో సాధించిన విజయాలతో సంతృప్తి చెంది నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని స్పష్టం చేశారు. ప్రజలు కూటమి ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ప్రతి ఒక్కరూ మరింత బాధ్యతతో పనిచేయాలని సూచించారు. 2029 ఎన్నికలే లక్ష్యంగా ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందించుకోవాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు. కేబినెట్ సమావేశం ముగిసిన అనంతరం సీఎం చంద్రబాబు మంత్రులతో రాజకీయ, పరిపాలనా అంశాలపై చర్చించారు. స్థానిక ఎన్నికల్లో కూటమి సాధించిన విజయాన్ని ప్రస్తావిస్తూ భవిష్యత్తులోనూ ఇదే ప్రజాభిమానాన్ని కొనసాగించేందుకు కృషి చేయాలని సూచించారు. ఎన్నికల విజయాన్ని బాధ్యతగా భావించాలే తప్ప గర్వంగా తీసుకోకూడదని స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో సాధించిన విజయాన్ని చూసి ఎవరూ గర్వపడవద్దని చంద్రబాబు మంత్రులకు సూచించారు. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రభుత్వంపై మరింత బాధ్యతను పెంచుతుందని పేర్కొన్నారు. ప్రతి మంత్రి తమ శాఖల పనితీరును మెరుగుపరచుకోవాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే ప్రభుత్వానికి ప్రధానమని, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా అమలయ్యేలా చూడాలని దిశానిర్దేశం చేశారు. రాజకీయ విజయాల కంటే ప్రజలకు అందించే సేవలకు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు.

2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే మంత్రులు, ప్రజాప్రతినిధులు పనిచేయాలని చంద్రబాబు సూచించారు. ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచుకోవాలని తెలిపారు. ప్రతి శాఖకు సంబంధించిన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల ఫలితాలు ప్రజలకు కనిపించేలా ఉండాలని, పాలనలో జవాబుదారీతనం పెరగాలని మంత్రులకు స్పష్టం చేశారు. రాష్ట్రంలో జరగాల్సిన తదుపరి ఎన్నికల విషయంలోనూ చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. సొసైటీలు, పంచాయతీలు, సహకార సంఘాలకు సంబంధించిన ఎన్నికలను నిర్ణీత షెడ్యూల్ ప్రకారమే నిర్వహిస్తామని తెలిపారు. స్థానిక సంస్థలు, సహకార వ్యవస్థలను మరింత బలోపేతం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయిన వెంటనే ప్రభుత్వ యంత్రాంగం పూర్తిస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.

### తెలంగాణ భవన్‌లో కేటీ ఆర్ తో
# అట్టేపల్లి రామప్రభు మర్యాదపూర్వక భేటీ..
## బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం..

శేరిలింగంపల్లి తెలుగు కె న్యూస్.. బీఆర్ఎస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా, పార్టీ నాయకత్వంతో ఆత్మీయ అనుబంధాన్ని కొనసాగిస్తూ అట్టేపల్లి రామప్రభు తన టీమ్ సభ్యులతో కలిసి తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కేటీఆర్ కి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేసి, ఆత్మీయంగా ముచ్చటించారు.

బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వంపై నమ్మకం, తెలంగాణ ప్రజల పట్ల నిబద్ధతతో పార్టీ శ్రేణులు ఐక్యంగా ముందుకు సాగాలనే స్ఫూర్తిని ఈ భేటీ చాటిచెప్పింది.

ఈ కార్యక్రమంలో సయ్యద్ హనీఫ్, సగ్గం బిక్షపతి, శనిగరపు శ్రీనివాస్, మోహన్, యాకన్న, దాసు నాయక్, సాయి గౌడ్, కె. శ్రీను, టి. ప్రదీప్, శేఖర్, భీమ్‌రాజ్, శ్రీను, రమేష్, రవి, పవన్, శ్రీరామ్, ప్రశాంత్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



### జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ప్రెస్ భవనానికి

# నిధులు మంజూరు చేయాలి

### ఎంపీ వంశీకృష్ణకు జైపూర్ జర్నలిస్ట్ జేఏసీ వినతి



జైపూర్: జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని జైపూర్ మండలంలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయడంతో పాటు ప్రెస్ భవనం నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణను జైపూర్ జర్నలిస్ట్ జేఏసీ కోరింది. ఈ మేరకు మంగళవారం జైపూర్ మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమానికి హాజరైన ఎంపీ వంశీకృష్ణకు జేఏసీ చైర్మన్ దుస్స భూమన్న ఆధ్వర్యంలో జర్నలిస్టులు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా జైపూర్ మండలంలో వివిధ పత్రికలు, మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు ఎన్నో సంవత్సరాలుగా ప్రజా సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు వృత్తిపరమైన ఇబ్బందులతో పాటు సొంత ఇల్లు లేకపోవడం వంటి సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

జైపూర్ మండలంలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులను గుర్తించి వారికి ప్రభుత్వం తరఫున ఇళ్ల స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీని కోరారు. అలాగే జర్నలిస్టుల సమావేశాలు, సమావేశాల నిర్వహణ, సమాచార సేకరణ, ప్రజా సమస్యలపై చర్చలకు ఉపయోగపడే విధంగా జైపూర్‌లో ప్రెస్ భవనం నిర్మాణానికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఎంపీ సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి

జర్నలిస్టుల సమస్యలను ఎంపీ వంశీకృష్ణ దృష్టికి తీసుకెళ్లిన సందర్భంగా జేఏసీ చైర్మన్ దుస్స భూమన్న మాట్లాడుతూ.. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం జైపూర్ జర్నలిస్ట్ జేఏసీ ఐక్యంగా పనిచేస్తుందని తెలిపారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, ప్రెస్ భవనం వంటి దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం చూపేందుకు ఎంపీ ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.

జైపూర్ ప్రాంత అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టులు నిరంతరం తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తున్నారని, వారి సంక్షేమానికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల సహకారం అవసరమని పేర్కొన్నారు. జర్నలిస్టుల విజ్ఞప్తిని ఎంపీ వంశీకృష్ణ సానుకూలంగా పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జేఏసీ నాయకులు కోరారు.

ఈ కార్యక్రమంలో జైపూర్ మండలానికి చెందిన పలువురు జర్నలిస్టులు పాల్గొని జేఏసీ తరఫున వినతిపత్రం అందజేశారు.

## సైబరాబాద్ కమిషనరేట్ లో భరోసా సెంటర్ ప్రారంభం..



శేరిలింగంపల్లి తెలుగు కె న్యూస్ .. గచ్చిబౌలి లోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన భరోసా సేంటర్ ను రాష్ట్ర డిజిపి సివి.అనంద్ , సైబరాబాద్ కమిషనరేట్ సిపి డాక్టర్ రమేష్ , సి ఎం సి కమిషనర్ సృజన లతో కలిసి పాల్గొని ప్రారంభించిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ .ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ మహిళలు, చిన్నారుల రక్షణ కోసం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రం ను ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, ఎంతో మంది మహిళలకు ,చిన్నారుల రక్షణ కొరకు ఉపయోగపడుతుంది అని, పోలీసు ల సేవలు అమోఘం అని, శాంతి భద్రతలు కాపాడటంతో పాటు వారికి రక్షణ గా నిలబడుతూ వారికి న్యాయం అందేలా భరోసా చేయూత నిస్తుంది అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ముఖ్యంగా మైనర్ బాలికలు సాధారణ పోలీస్ స్టేషన్లు లేదా బహిరంగ కోర్టు ప్రాంగణాలకు వెళ్లినప్పుడు భయాందోళనలతో జరిగిన విషయాన్ని చెప్పలేకపోతారని గుర్తుచేశారు..అటువంటి వారి కోసం భరోసా కేంద్రాల్లో ప్రత్యేక నిపుణులతో కౌన్సెలింగ్, వైద్య పరీక్షలు, న్యాయ సహాయం (ప్రాసిక్యూషన్) అన్నీ ఒకే భవనంలో కల్పించడం వలన వారికి కొండత అండగా నిలవడం లో ఎంతగానో తోడ్పడుతాయి అని, వారి జీవితాలలో వెలుగులు నింపినవారు అవుతామని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి సివి.అనంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల రక్షణ కోసం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని, ఇది తెలంగాణ పోలీసు విభాగానికి గర్వకారణమని నూతన భరోసా సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వక్త పేర్కొన్నారు..దాదాపు పదేళ్ల క్రితం ప్రారంభమైన భరోసా కేంద్రాలు దేశంలోనే అత్యంత విశిష్టమైనవని కొనియాడారు..అత్యాచార బాధితులు,ముఖ్యంగా మైనర్ బాలికలు సాధారణ పోలీస్ స్టేషన్లు లేదా బహిరంగ కోర్టు ప్రాంగణాలకు వెళ్లినప్పుడు భయాందోళనలతో జరిగిన విషయాన్ని చెప్పలేకపోతారని గుర్తుచేశారు..అటువంటి వారి కోసం భరోసా కేంద్రాల్లో ప్రత్యేక నిపుణులతో కౌన్సెలింగ్, వైద్య పరీక్షలు, న్యాయ సహాయం (ప్రాసిక్యూషన్) అన్నీ ఒకే భవనంలో కల్పిస్తున్నట్లు తెలిపారు..బాధితులకు తొలుత మానసిక ధైర్యాన్ని ఇచ్చి, స్నేహపూర్వక వాతావరణంలో వివరాలు సేకరించడం ద్వారా నేరస్థులకు త్వరితగతిన శిక్షలు (కన్విక్షన్లు) పడేలా చేయవచ్చని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని భరోసా కేంద్రంలో 'చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టు' కూడా ఒకే ప్రాంగణంలో పనిచేస్తుండటం వల్ల విచారణ వేగవంతం అవుతోందని వివరించారు..సమాజంలో మృగాల్లా ప్రవర్తించే నేరస్థుల వల్ల బాధితులయ్యే వారికి అండగా నిలవడంలో ఈ కేంద్రాల పాత్ర ఎంతో కీలకమని అన్నారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రిలో కిరాణా షాప్ చాటున అక్రమ మద్యం విక్రయాలు : భారీగా మద్యం సీజ్, నిందితురాలు అరెస్ట్



మందమర్రి:

మందమర్రి మార్కెట్ ఏరియాలో కిరాణా షాప్ ముసుగులో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మద్యం నిల్వ ఉంచి, విక్రయిస్తున్న ఒక మహిళను మందమర్రి పోలీసులు శనివారం మధ్యాహ్నం పట్టుకున్నారు.

కేసు వివరాలు:

పోలీసులకు అందిన నమ్మదగిన సమాచారం మేరకు మందమర్రి పోలీసులు మార్కెట్ ఏరియాలోని ఒక కిరాణా షాపుపై దాడి చేశారు. అక్కడ ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ ఉంచిన భారీ పరిమాణంలో వైన్స్, బీర్లను స్వాధీనం చేసుకున్నారు.

నిందితురాలి వివరాలు:

పోలీసుల విచారణలో నిందితురాలు మందమర్రికి చెందిన కొనగంటి రమ ఏ రాములమ్మ (61 సం), భర్త: (లేట్) సురేష్ గా గుర్తింపు పొందింది. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురాశతో, మద్యం షాపుల నుండి వైన్స్, బీర్లు కొనుగోలు చేసి, తన కిరాణా షాపులో నిల్వ ఉంచి చుట్టుపక్కల వారికి ఎక్కువ ధరలకు అమ్ముతున్నట్లు ఆమె పోలీసుల ఎదుట నేరాన్ని అంగీకరించింది.

నిందితురాలి నివాసం/షాపులోని ఒక గది నుండి పోలీసులు పంచుల (సాక్షుల) సమక్షంలో మద్యాన్ని సీజ్ చేశారు.

మొత్తం మద్యం పరిమాణం: 74. 450లీటర్లు (74,450 ఎఎ్ఎ) సొత్తు విలువ: ?38,860/-

మందమర్రి పోలీసులు నిందితురాలిని అదుపులోకి తీసుకుని, మద్యం బాటిళ్లను సీజ్ చేసి కేసు నమోదు చేశారు. తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది. చట్టవిరుద్ధంగా మద్యం బెల్ట్ షాపులు నడిపినా, అక్రమంగా నిల్వ ఉంచినా కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## అంబాత్రయ క్షేత్ర పీఠాధిపతిని దర్శించుకున్న బుర్ర శ్రీనివాస్ గౌడ్..! స్వామివారి ఆశీస్సులు తీసుకున్న గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్





హుస్నాబాద్ నవంబర్ 10(తెలుగు కే 24 న్యూస్ )ఉమ్మడి మహబూబ్ నగర్,నారాయణపేట జిల్లాలోని ఉట్కూరు మండలం బిజ్జూర్ గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ అంబాత్రయ క్షేత్రాన్ని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ దర్శించుకున్నారు.

అనంతరం క్షేత్రంలో కొలువుదీరిన మహా చండీ, సరస్వతి, మహాలక్ష్మి అమ్మవార్లను దర్శించుకుని, ఆశీర్వాదం పొందారు. క్షేత్ర పీఠాధిపతి ఆదిత్య పరబ్రహ్మ స్వామి ఆశీస్సులు తీసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుతూ ఈ రోజు అంబాత్రయ క్షేత్రాన్ని సందర్శించి, అమ్మవారిని దర్శించుకోవడం జరిగిందని తెలిపారు.ఆయన వెంట సీనియర్ జర్నలిస్టులు ప్రజా దర్బార్ రిపోర్టర్ లావుడ్య దేవేందర్ నాయక్, దామోదర్, గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ గౌడ్, సీనియర్ నాయకులు రామన్న తదితరులు పాల్గొన్నారు.

## నాగపురి ఉన్నత పాఠశాలలో "" డాక్టర్ అందెశ్రీ ప్రథమ వర్ధంతి



""జనగామ నియోజకవర్గం, తెలుగు.కే.న్యూస్, (10నవంబర్) చేర్యాల:- మండలం నాగపురి ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర గీత రచయిత డాక్టర్ అందెశ్రీ గారి ప్రథమ వర్ధంతిని నిర్వహించారు. మంగళవారం నాడు స్వర్గీయ అందెశ్రీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలికట్ట ఐలయ్య మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా మద్దూరు మండలం రేబర్తి గ్రామంలో 1961 జులై 18న జన్మించి, 2025 నవంబర్ 10 న హైదరాబాదులో పరమపదించారు. పశువుల కాపరి నుండి ప్రపంచ కవిగా ఎదగడం ఈ ప్రాంతం అదృష్టం అని అన్నారు. ఆయన రాసిన తెలంగాణ ఉద్యమ గీతాలు, రాష్ట్ర గీతమైన జయ జయహే తెలంగాణ. మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు.కొమ్మ చెక్కితే బొమ్మరా కొలిచి మొక్కితే అమ్మ రా.చూడ చక్కని తల్లి చుక్కల్లో జాబిల్లి, ఎంత గొప్ప వింత చూడమ్మా ఈ సృష్టిలో, లాంటి అనేక గేయాలు రాశాడన్నారు. ఆయన రాసిన మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు గేయం పాఠ్యపుస్తకాలు చోటు చేసుకోవడం చాలా గొప్ప విషయం అన్నారు. ఆయన నిజంగా పల్లె కవి, పకృతి కవి, ప్రజా కవి, సహజ కవి, ప్రపంచ కవి, లోక కవిగా ఎదిగారు అన్నారు. ఆయన రాసిన గీతం తెలంగాణ రాష్ట్ర గీతంగా ప్రకటించిన తర్వాత నాగపురి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రావడం,ఇక్కడి విద్యార్థులు ఆయనను చూసే అదృష్టం కలిగిందన్నారు. ప్రస్తుతం ఆయన మన మధ్య లేకపోవడం తీరని లోటని, దురదృష్టకరమని అన్నారు. జనగణమన గీతం రాసిన విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్, వందేమాతర గీతం రాసిన బకించంద్ర చటర్జీ, మా తెలుగు తల్లికి మల్లెపూదండ గీతశీ రాసిన శంకరంబాడి సుందరాచారి, పాఠశాల ప్రతిజ్ఞను రాసిన పైడిమర్రి వెంకట సుబ్బారావు గారాలను చూడలేకపోయినా... తెలంగాణ రాష్ట్ర గీత రచయితను పాఠశాల విద్యార్థులకు అందెశ్రీ తో తనకున్న అక్షర బంధంతో మా పాఠశాలకు రప్పించడం నాకు దక్కిన అదృష్టమని ఐలయ్య అన్నారు.

## "" నవంబర్ 15న 36వ,రైతు మహాసభలు జయప్రదం చేయాలని ప్రచార ట్రాక్టర్ ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభించిన "" సి.ఐ.టి.యు రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు ""



జనగామ నియోజకవర్గం, తెలుగు.కే.న్యూస్, (10నవంబర్) చేర్యాల:- సబ్ డివిజన్ , కొమురవె ల్లి:- నవంబర్ 15 నుండి 18 వరకు ""నల్లగొండ జిల్లా కేంద్రం""లో ఏఐకేఎస్ అఖిల భారత 36 వ రైతు మహాసభలు జరగనున్నాయి. 15న భారీ బహిరంగ సభ ను విజయవంతం చేయాలని, మన ప్రాంత రైతులు వేల సంఖ్యలో ""నల్లగొండ బహిరంగ సభ""కు తరలి రావాలని , ""సిఐటియు కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు"" పిలుపునిచ్చారు. కొమరవెల్లి మండల కేంద్రంలో ట్రాక్టర్ ర్యాలీ ప్రారంభ సభకు తెలంగాణ రైతు సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్నా చుక్క రాములు గారు మాట్లాడుతూ నేడు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్ల వ్యవసాయ రంగం తీవ్రమైన సంక్షోభం లోకి నెట్టబడిందని రైతులు ఎండనక వాననక ఆరుగాలం కష్టపడ్డా ఫలితం లభించడం లేదని రైతులను ఈ ప్రభుత్వాలు కావాలని ఇబ్బందులకు గురి చేస్తూ కార్పొరేటు వ్యవసాయానికి మోడీ ప్రభుత్వం అనుకూల విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్లకు ఎర్ర తివాచి పరుస్తున్నదని దీన్ని మన దేశ రైతాంగం ఏకమై పోరాడాలని ఈ పోరాటాలకు ఏఐకేఎస్ అఖిలభారత రైతు సంఘం నవంబర్ 15 నుండి 18 వరకు నల్లగొండలో జరిగే మహాసభలలో రూపకల్పన చేస్తుందని ఈ పోరాటాల్లో పార్టీలకతీతంగా రైతులందరూ కలిసి రావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కాముని గోపాలస్వామి, సందబోయిన ఎల్లయ్య ,రాళ్ల బండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి ,బద్ది పడిగ కృష్ణారెడ్డి ,బండ కింది అరుణ్ కుమార్ ,తాడూరి రవీందర్, ఆలేటి యాదగిరి , అత్తినీ శారద, చొప్పరి రవికుమార్, దాసరి ప్రశాంత్, చల్లారపు తిరుపతిరెడ్డి, సర్పంచ్ గొర్రె శ్రీనివాస్, ఆముదాల రంజిత్ రెడ్డి, బత్తుల అభిషేక్ భాను, ఆముదాల రంజిత్ రెడ్డి, రాళ్ల బండి నాగరాజు, ఎం డి షఫీ, బక్కెల్లి బాలకిషన్, పాకనాటి బాల నర్సయ్య ,మహేష్ ,నక్క లావణ్య, తుప్పతి రాజు, కోనేరు ప్రవీణ్ ,నాగపురి కనకయ్య, ఆముదాల నర్సిరెడ్డి , దండ్ల రమేష్ ,బోడిగం నర్సిరెడ్డి, కొంగరి చంద్ర మజుందర్, విగ్నేశ్వరి, నర్సవ్వ ,రేపాక కుమార్, సుర్ణ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను సమర్థవంతంగా చేపట్టాలి


### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

మంచిర్యాల జిల్లా నవంబర్ 10, 2026: తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య.

జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి మండలం సారంగపల్లి, ఆదిలపేట, పొన్నారం గ్రామపంచాయతీల పరిధిలో వి బి జి రామ్ జి పథకం క్రింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. సారంగపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మురుగు కాలువలు, ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ సోక్ పిట్, సి.సి. వర్క్‌సైట్ పనులు, ఆదిల్ పేట గ్రామపంచాయతీలోని పి.టి. వర్క్‌సైట్‌ను పరిశీలించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలైన ఆసరా పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలలో అందిస్తున్న అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాల నిర్వహణ తనిఖీ చేశారు. అర్హులైన ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించి నాణ్యమైన విద్యను అందించాలని అవగాహన కల్పించారు. 3 గ్రామపంచాయతీల పరిధిలో పథకంలో భాగంగా చేపడుతున్న ఇంకుడు గుంతల నిర్మాణం, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ రీఛార్జ్ స్ట్రక్చర్లు, బోర్‌వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్ల నిర్మాణ పనులను పరిశీలించారు. గ్రామాలలోని వి.ఓ. భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి వాటి పనితీరును పరిశీలించారు. గ్రామాలలో త్రాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, నీటి సమస్యల నివారణకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. రానున్న రోజులలో ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు, కరువు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు అవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని సూచించారు. గ్రామాలలో నీటి వనరుల పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయితీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖల ఎ.ఈ.లు., ఉపాధి హామీ ఎ పి ఓ, ఈ.సి., టి.ఎ., పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల సర్పంచ్ లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడ భీమేశ్వర స్వామి ఆలయంలో కార్తీక సందడి



కరీంనగర్ కే న్యూస్ నవంబర్ 10వేములవాడ రాజన్న సన్నిధికి కార్తీకమాసం శోభ సంతరించుకుంది, మంగళవారం నుంచి నెల రోజుల పాటు శివాలయాలు విశేష పూజలతో శోభయామానంగా కనిపించనున్నాయి, స్వామివారికి పూజలతో పాటు భక్తులు ఉపవాస దీక్షలు కొనసాగించ డం విశేషం..కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా వేములవాడలోని శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో దేవ స్థానంలో ప్రత్యేక పూజలు, ఉత్సవాల నిర్వహణకు ఆల య అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నవంబర్ 10 నుంచి డిసెంబర్ 8వ తేదీ వరకు నెలరోజుల పాటు కార్తీక మాసోత్సవాలు నిర్వహించనున్నారు. కార్తీక సోమవారాలు, పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమా లు చేపట్టనున్నారు అయితే రాజన్న ఆలయ అభివృద్ధి పనులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రధాన ఆలయంలో స్వామి వారికి ఏకాంతంగా పూజలు నిర్వహిం చనున్నట్లు ఆలయ వర్గాలు వెల్లడించా యి. కార్తీక మాసాన్ని పురస్క రించుకొని రాజన్న ఆలయ అనుబంధ దేవాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలోనూ నెలరోజుల పాటు ప్రత్యేక పూజలు జరగనున్నాయి

కార్తీక మాసంలోని ప్రతి సోమవారం ప్రధాన ఆలయంలో శ్రీ రాజరాజేశ్వర స్వామివారికి ఏకాంతంగా మహా న్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించనున్నారు. అదేవిధంగా శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలోనూ స్వామివారికి రుద్రాభిషేకం జరపనున్నారు

ఈ నెల 21వ తేదీన కార్తీక శుద్ధ ద్వాదశి సందర్భంగా శ్రీ లక్ష్మీ అనంతపద్మనాభ స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహించనున్నారు. అనంతరం శ్రీకృష్ణ తులసి కల్యా ణం జరగనుంది.

అలాగే నవంబర్ 24న కార్తీక పౌర్ణమి, వైకుంఠ చతుర్దశి సందర్భంగా ప్రధాన ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, అన్నపూజలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## సర్పంచ్ కన్నూరి రాజబాబు కుటుంబానికి

# అండగా మాదిగ సంఘం

పుట్టపాక గ్రామం నవంబర్ 10 తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య.

మంతిని మండలం పుట్టపాక గ్రామం

దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్యాయత్నం కేసులు నమోదు చేయాలి

నిందితుడిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి.. మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య డిమాండ్

మంథని మండలం పుట్టపాక గ్రామ సర్పంచ్ కన్నూరి రాజబాబు, ఆయన కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ దుర్భాషలాడిన నగరంపల్లి గ్రామ ఉపసర్పంచ్ తిరుపతి రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా నిందితుడిని వెంటనే అరెస్టు చేయడంతో పాటు, అతనికి సహకరించిన వారిపై కూడా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం, హత్యాయత్నం కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఆమె కోరారు.



ఈ ఘటన నేపథ్యంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన నాయకులు, ప్రజలు ఐక్యంగా ముందుకు వచ్చి పుట్టపాక గ్రామానికి చేరుకుని సర్పంచ్ కన్నూరి రాజబాబు కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి అండగా ఉంటామని భరోసా కల్పించి, మనోధైర్యం నింపారు. ఈ సందర్భంగా రామగిరి లావణ్య బాధిత కుటుంబానికి సంఘీభావం ప్రకటిస్తూ, సామాజికంగా, న్యాయపరంగా అండగా నిలుస్తామని తెలిపారు.

అలాగే మంథని అంబేద్కర్ సెంటర్‌లో బాధిత కుటుంబానికి నిందితుడు క్షమాపణ చెప్పి, వారి కాళ్లు మొక్కిన తర్వాతే అతడిని రిమాండ్‌కు పంపించాలని పోలీసులను కోరినట్లు లావణ్య తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధ్యులందరిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాలకు చెందిన మాదిగ సామాజిక వర్గ నాయకులు, యువకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని బాధిత కుటుంబానికి సంఘీభావం తెలిపారు.

## ఈనెల 12 నుండి 18 వరకు మండలాల వారీగా చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించాలి . బి. చంద్రశేఖర్ కలెక్టర్



తెలుగు కే న్యూస్ తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి.మంగళవారం జిల్లా కలెక్టర్ వివిధ అంశాల పై సంబంధిత జిల్లా అధికారులు , మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

పెన్షన్ల పంపిణీలో సంబంధిత ఎమ్మెల్సీలు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, పండగ వాతావరణం లో పెన్షన్లు పంపిణీ చేయాలని, ముందుగా ప్రజాప్రతినిధుల సమ్మతితో పెన్షన్ పంపిణీ చేసే తేదీలను ఖరారు చేయాలని, ఎట్టి పరిస్థితులలో అనర్హులకు పెన్షన్లు ఇవ్వరాదని, ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి పెన్షన్ ఇవ్వాలని,ఏదైనా దరఖాస్తు తిరస్కరిస్తే సరైన కారణాలతో గ్రామపంచాయతీ కార్యదర్శికి తెలియజేయాలని చెప్పారు.

వి బి జి రామ్ జి కింద పనులు ప్రారంభించని గ్రామపంచాయతీ ఉండకూడదని, అందువలన తక్షణమే అన్ని గ్రామపంచాయతీలలో పనులు ప్రారంభించాలని, లేబర్ టర్న్ అవుట్ పెంచాలని, మంజూరైన పనులన్నీ గ్రౌండ్ కావాలని, ఫీడర్ ఛానల్ లలో పిచ్చి మొక్కల తొలగింపు, పూడికతీత, చెట్ల తొలగింపు చేపట్టాలని, ఇందుకు సంబంధించి ఇరిగేషన్ శాఖ సహాయ ఇంజనీర్లు వెంటనే ఆచనాలు రూపొందించి వారంలోగా వాటిని ఎంపీడీవోలకు పంపించాలన్నారు.మ్యాజిక్ సోక్ పిట్లు, కమ్యూనిటీ సోక్ పిట్లు, బోర్ వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్లు

రూఫ్ టాప్ స్ట్రక్చర్లు,డ్రైనేజీ సోక్ పిట్లు అన్ని గ్రామాలలో ప్రారంభించాలని ,ముందుగా మోడల్ గ్రామాలలో సాచ్యురేషన్ పద్ధతిలో పూర్తి చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

ఎల్ ని నో ను దృష్టిలో ఉంచుకొని పశువులకు ఇబ్బందులు కలగకుండా అన్ని గ్రామాలలో పశువుల తొట్టి లతోపాటు, నీటి కార్యం ఉన్నచోట పశుగ్రాసం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, ఈ బాధ్యత వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు తీసుకోవాలని, పశువులకు మేకలకు నీటి తొట్లుఉండేలా చూడాలని, ఎక్కడైనా పశువుల తొట్లకు మరమ్మతులు అవసరమైతే ఎంపీడీవోలు చేపట్టాలని, నెలాఖరులోపు పశువుల నీటి తొట్లు లేని చోట నీటి తొట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.

జిల్లాలో 20 పాఠశాలల్లో ఇంకా టాయిలెట్స్ లేవని గుర్తించడం జరిగిందని, ఆ పాఠశాలలో వెంటనే టాయిలెట్ పనులు ప్రారంభించి వచ్చే వారంలోగా పూర్తి చేయాలని చెప్పారు .

జిల్లా వ్యాప్తంగా 800 మంది విద్యార్థులు మధ్యలో బడి మానివేసినట్లు గుర్తించడం జరిగిందని, అందువలన తహసిల్దార్, ఎంఈఓ, అంగన్వాడి వర్కర్లు సంబంధిత విద్యార్థి ఇంటికి వెళ్లి తిరిగి పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి ,జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్, జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్రావు, సంబంధిత అధికారులు హాజరయ్యారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న వంచ సుదర్శన్ రెడ్డి నరహరి లక్ష్మారెడ్డి ప్యానెల్



కరీంనగర్ కే న్యూస్ నవంబర్ 10ఉమ్మడి కరీంనగర్ జిల్లా రెడ్డి సంఘం కు జరగనున్న ఎన్నికల్లో అధ్యక్షులు వంచ సుదర్శన్ రెడ్డి, కార్యదర్శి నరహరి లక్ష్మారెడ్డి, కోశాధికారి ఎడమ జగన్మోహన్ రెడ్డి ప్యానల్ గెలుపు కోసం ప్యానల్ అభ్యర్థులు కార్యకర్తలు గ్రామ గ్రామాన గ్రామ పెద్దలను, ఓటర్లను, ముఖ్య నాయకులను కలుస్తూ 2023 లో జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన పాలకవర్గం మూడున్నర సంవత్సరాలుగా అభివృద్ధి చేయకుండా, అంతర్గత కలహాలతో రెడ్డి బంధువులను పట్టించుకోకుండా, గతంలో ఇచ్చిన ఎన్నికల వాగ్దానంలో ఒక్కటి తప్ప ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని, ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో పాలకవర్గానికి చెందిన వారే ప్రధాన పోటీదారులుగా, పోటీ చేస్తూ అనేక హామీలు ఇస్తూ మళ్లీ ఒకసారి ఓటర్లను మోసం చేసే విధంగా వస్తున్నారని మా ప్యానల్ ను గెలిపిస్తే పెద్దల, దాతల సహకారంతో, వారి సలహా సూచనలతో బాలికల హాస్టల్ నిర్మాణము, వృద్ధుల ఆశ్రమము, పాఠశాల ప్రారంభం లీగల్ సెల్, యువ ,మహిళా ,రైతు కమిటీలను ఏర్పాటు చేయడం, నాన్ఏసీ కళ్యాణ మండపాన్ని ఏసీగా మార్చడం, గ్రామాలలో రెడ్డి సంఘాలను బలోపేతం చేయడం, వాటిని జిల్లా రెడ్డి సంఘానికి అనుసంధానం చేస్తామని ఒకసారి మాకు మా ప్యానల్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని గ్రామ గ్రామాన ఓటర్లను కలుస్తూ ప్రచారం చేస్తున్న పంచ సుదర్శన్ రెడ్డి, నరహరి లక్ష్మారెడ్డి గార్ల ప్యానల్ సభ్యులు పాల్గొన్నారు

## పసుపు రైతులకు ఆధునిక యంత్రాల పంపిణీ పసుపు సాగులో ఆధునిక సాంకేతికతతో రైతులకు మెరుగైన ఆదాయం -- పల్లె గంగారెడ్డి



నిజామాబాద్ జిల్లా, ఆర్మూర్ మండలం, నవంబర్ 10: తెలుగు కే న్యూస్ ప్రతినిధి:ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి లో జాతీయ పసుపు బోర్డు ఆధ్వర్యంలో పసుపు రైతులకు బాయిలర్, పాలిషర్ యంత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పసుపు రైతులకు ఆధునిక యంత్రాలను అందజేశారు.

పసుపు ఉడకబెట్టడం, పాలిషింగ్ ప్రక్రియలను సులభతరం చేయడంతో పాటు, ఉత్పత్తి నాణ్యతను పెంచి రైతులకు మెరుగైన ఆదాయం అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, యంత్రాల వినియోగం, వాటి ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. పసుపు సాగులో నూతన పద్ధతులను ప్రోత్సహిస్తూ రైతుల సంక్షేమం, పసుపు ఉత్పత్తుల నాణ్యత పెంపు, ఆర్థిక అభివృద్ధి కోసం జాతీయ పసుపు బోర్డు నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బోర్డు సెక్రటరీ భవానీ శ్రీ, ఐఏఎస్, డిప్యూటీ డైరెక్టర్ ప్రత్యూష్ టి.పి., సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ రాజమాణిక్యం, రాణి, జవహర్, జాతీయ పసుపు బోర్డు కార్యాలయ అధికారులు, యంత్రాల లబ్ధిదారులు, పలువురు పసుపు రైతులు పాల్గొన్నారు.

పసుపు రైతుల అభ్యున్నతే లక్ష్యంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకువస్తూ రైతుల ఆదాయాన్ని పెంచేందుకు జాతీయ పసుపు బోర్డు కృషి చేస్తోంది.

## గురుకుల హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



తెలుగు కే న్యూస్ ఎల్బీనగర్‌గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని జెడ్‌సీ కార్యాలయం వెనుక ఉన్న గురుకుల హాస్టల్‌ను ఎల్బీనగర్ శాసనసభ్యులు శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా హాస్టల్‌లో విద్యార్థులకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలు, భోజన నాణ్యత, తాగునీటి సదుపాయం, పారిశుద్ధ్యం తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.

హాస్టల్‌లో నీటి సమస్య తీవ్రంగా ఉందని గుర్తించారు. విద్యార్థులు వినియోగించే నీటిని 3, 4 అంతస్తులకు కూడా వారే తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఉందని తెలుసుకున్నారు. అలాగే 60 మూత్రశాలలకు కేవలం 8 మాత్రమే వినియోగంలో ఉండటం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. మిగిలిన మూత్రశాలలను వెంటనే మరమ్మతులు చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, పౌష్టికాహారం, స్వచ్ఛమైన తాగునీరు, పరిశుభ్రమైన వాతావరణం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని సుధీర్ రెడ్డి గారు స్పష్టం చేశారు. విద్యార్థుల సంక్షేమం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని సూచించారు.

హాస్టల్‌లో గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించి, విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్,రమేష్ ముదిరాజ్,బిచినేపల్లి వెంకటేశ్వరరావు, శ్రీశైలం యాదవ్,రమణారెడ్డి,గండి సన్నియాదవ్,కొత్త రవీందర్ రెడ్డి గార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐకేఎస్ 36వ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ




నిజామాబాద్ జిల్లా, ఆర్మూర్ మండలం, నవంబర్ 10: తెలుగు కే న్యూస్ ప్రతినిధి: ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలోని మామిడిపల్లి లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏఐకేఎస్ 36వ అఖిల భారత మహాసభల పోస్టర్లను రైతులతో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్ మాట్లాడుతూ.. నవంబర్ 15 నుంచి 18 వరకు నల్గొండలో మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నవంబర్ 15న లక్ష మంది రైతులతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నామని, ఈ సభకు మాజీ ఎంపీ బృందా కరత్, ఏఐకేఎస్ జాతీయ అధ్యక్షుడు అశోక్ దావలే, కార్యదర్శి విజ్జు కృష్ణన్ హాజరవుతారని పేర్కొన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాట కార్యాచరణ రూపొందించడమే మహాసభల లక్ష్యమన్నారు. రైతులు, కార్మికులు, మేధావులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెద్దె వెంకట్ రాములు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టీ. భూమన్న, బి. రవి, మల్లయ్య, ఎర్రన్న, చిన్న గంగారం, మౌలాజి, నర్సారెడ్డి, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ ని తిరుమల గార్డెన్స్ లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సన్నాహక సమావేశం.

## ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్




హుస్నాబాద్, నవంబర్ 10, (తెలుగు కే 24 న్యూస్ )హుస్నాబాద్ తిరుమల గార్డెన్ జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ పెట్టెం నవీన్ ,వైస్ చైర్మన్ దాసరపు అనురాగ్ ,మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి ,వైస్ చైర్మన్ చిత్తారి పద్మ ,ఏడు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , సోషల్ మీడియా వారియర్లు ,ఇతర ముఖ్య నాయకులు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..

వైద్యరంగంలో స్పెషలైజేషన్ ప్రాధాన్యత పెరిగినట్లే, రాజకీయాలలో సోషల్ మీడియా కళ్లు,చెవులుగా మారి అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది...

సోషల్ మీడియాలో అసత్యాలను తిప్పికొడుతూ క్షేత్రస్థాయిలో వచ్చిన మార్పులను, చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉంది..

సన్నబియ్యం, ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణమాఫీ వంటి పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ముఖ్యంగా రుణమాఫీ లబ్ధిదారులతో స్వయంగా వీడియోలు తీయించి ప్రచారం చేయాలి.

నియోజకవర్గంలోని దివ్యాంగులు, వృద్ధులకు అలింకో ద్వారా చేతికర్రలు, బ్యాటరీ రిక్షాలు, కృత్రిమ కాళ్లు/చేతులు, వినికిడి పరికరాలు వంటి సహాయ పరికరాలు ఉచితంగా అందజేసే కార్యక్రమం చేపట్టాం.

నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు వందలాది కంపెనీలతో జనవరి నెలలో భారీ ఎత్తున జాబ్ మేళా నిర్వహిస్తున్నాం..

గ్రామీణ యువత కోసం ప్రతి గ్రామానికి రూ. 1 లక్ష (పెద్ద గ్రామాలకు రూ. 2 లక్షలు) నిధులతో కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ కోర్టులు, వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేసేందుకు కార్యచరణ తీసుకున్నాం..

అన్ని గ్రామాల్లో తాగునీటి ఫిల్టర్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్లాస్టిక్ రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాలకు ప్రత్యామ్నాయ వస్తువులు, హోటళ్లకు స్టీల్ గ్లాసులు పంపిణీ చేశాం..

కబడ్డీ అకాడమీ, స్విమ్మింగ్ పూల్ నిర్మాణంతో పాటు కళలు, నృత్యం వంటి అంశాల్లో ప్రత్యేక శిక్షణకు సౌకర్యాలు కల్పిస్తున్నాం..

ఇందిరమ్మ ఇళ్లు లేదా ఇతర సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి పక్షపాతం లేకుండా కేవలం అర్హత ఉన్న పేదలకే న్యాయం జరిగేలా చూడాలి.

కాంగ్రెస్ పార్టీ వారియర్లు గా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి గడప గడప కి తీసుకెళ్లాల్సిన బాధ్యత మీదే.

# బాలల హక్కులు - రక్షణ మనందరి బాధ్యత

## చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ అధికారి రాజు

హుస్నాబాద్ నవంబర్ 10(తెలుగు కే 24 న్యూస్) బాలల హక్కులు – రక్షణ మనందరి బాధ్యత అని చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ అధికారి రాజు అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మాలపల్లి గ్రామంలో డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారి రాజు మాట్లాడుతూ, బాలల హక్కులు – రక్షణ మన అందరి బాధ్యత అని, బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. బాల్య వివాహ నిషేధ చట్టం 2026 ప్రకారం శిక్షార్హులు అవుతారని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, లైంగిక వేధింపుల నుండి బాలల రక్షణ కోసం పోక్సో చట్టం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బాలలకు ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం 2009 పై అవగాహన కల్పించారు. ప్రతి గ్రామంలో ఈ కమిటీ బాలల పరిరక్షణ




కొరకు కృషి చేస్తుందని తెలిపారు. బాలలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు కాల్ చేయాలని సూచించారు. గ్రామ సర్పంచ్ వెన్న స్వర్ణలత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జయప్రద, పాఠశాల హెచ్ఎం సతీష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సుజాత, అంగన్వాడి టీచర్ సరోజన, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### కేవలం రోజుకు ఒక్క రూపాయి ఖర్చుతో కుటుంబానికి

# 2 లక్షల జీవిత భద్రత

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం యాదమరి మండలం నవంబర్ 10 తెలుగు కే న్యూస్
ప్రధానమంత్రి బీమా పథకంతో అండ యాదమరిలో మృతుని కుటుంబానికి ఆర్థిక భరోసా
యాదమరి మండలంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా పథకం ద్వారా వరదరాజు పల్లి గ్రామంలో గణేష్ మృతుడి కుటుంబానికి రెండు లక్షల రూపాయల చెక్కు కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించింది. యాదమరి యూనియన్ బ్యాంకు పరిధిలో ఖాతాదారుడైన కె. గణేష్ బాబు అకాల మరణం చెందడంతో, ఆయన కుటుంబానికి బీమా సొమ్ము రూ. 2 లక్షలు అందజేశారు.యాదమరిలోని యూనియన్ బ్యాంకు బ్యాంకింగ్ సేవా కేంద్రం ద్వారా బీమా పథకంలో నమోదు చేసుకున్న గణేష్ బాబు మరణానంతరం, ఆయన నామినీ కె. ప్రేమలకు మంగళవారం బ్యాంకు అధికారులు చెక్కు రూపంలో రూ. 2 లక్షల బీమా సొమ్మును అందజేశారు.ఈ సందర్భంగా యాదమరి యూనియన్ బ్యాంకు శాఖ నిర్వాహకులు రంగస్వామి మాట్లాడుతూ, ఫినో చెల్లింపుల బ్యాంకు సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు స్థానిక బ్యాంకింగ్ సేవా కేంద్రాల ద్వారా బ్యాంకు సేవలను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. తక్కువ ప్రీమియంతో లభించే ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా పథకం, ప్రధానమంత్రి సురక్ష బీమా పథకాలు ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ




కార్యక్రమంలో ఫినో బ్యాంకు రాష్ట్ర అధికారి కొప్పోలు ఏడుకొండలరావు, ఖాతాదారుల విభాగం అధికారి అనిల్ కుమార్, శిక్షణ నిర్వాహకులు శివరామ్, యూనిస్, చంద్రేష్, ప్రదీపన్, విశ్వనాథ్, బాలాజీ, ఎస్. స్వప్న, ఎం. స్వప్న, లిఖిత, నవీన్ కుమార్ తదితర బ్యాంకింగ్ ప్రతినిధులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజలందరూ తమ సమీపంలోని యూనియన్ బ్యాంకు సేవా కేంద్రాలను సంప్రదించి ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా, ప్రధానమంత్రి సురక్ష బీమా పథకాలలో నమోదు చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు.అకాల మరణంతో ఆ కుటుంబానికి బీమా భరోసా!రూ. 2 లక్షల చెక్కు అందజేసిన యాదమరి యూనియన్ బ్యాంకు అధికారులు మేనేజర్ రంగ ప్రసాద్ మరియు బ్యాంక్ సిబ్బంది

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు సిద్ధం: ఎంపీ వంశీకృష్ణ

### చెన్నూరు నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి మంత్రి వివేక్ వెంకటస్వామి చొరవతో రూ.10 కోట్ల నిధులు

### సోమనపల్లిలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం



మంచిర్యాల జిల్లా: జైపూర్ నవంబర్ 10 తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య.
జైపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 320 మంది విద్యార్థులకు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి విద్యాభ్యాసం, సమస్యలు, భవిష్యత్తు లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ..చెన్నూరు నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రత్యేక చొరవతో రూ.10 కోట్ల నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.సోమనపల్లి గ్రామంలో సుమారు రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, ఈ పాఠశాల అందుబాటులోకి వస్తే చెన్నూరు నియోజకవర్గ విద్యార్థులకు ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలతో నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు.
రాష్ట్రంలో విద్యారంగ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీ వంశీకృష్ణ తెలిపారు.

## ఘనంగా చిన్నారి నామకరణ మహోత్సవం



మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి నియోజకవర్గం తెలుగు న్యూస్ ప్రతినిధి -- కాసిపేటకాసిపేట మండలం దేవాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు సేవలందిస్తూ జీవనం సాగిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ స్వామి దంపతులకు జన్మించిన చిన్నారి నామకరణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవాపూర్ గ్రామ సర్పంచ్ సిదం రామ్‌దాస్, కాసిపేట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రమణ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా స్వామి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ నామకరణ వేడుకలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ పెద్దలు, పలువురు నాయకులు పాల్గొని చిన్నారికి ఆశీస్సులు అందించారు.

## ముంగి శివను పరామర్శించిన జాలేనరసింహారెడ్డి




తెలుగు కే న్యూస్ చందంపేట.చందంపేట మండలంలోని కంబాలపల్లి గ్రామానికి చెందిన ముంగి శివ కుర్మేడు క్రాస్ రోడ్డులో రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ లోని వనస్థలిపురం ప్రాంతంలో హైదరాబాద్ రియాబులేషన్ సెంటర్ లో చికిత్స పొందుతున్న కంబాలపల్లి గ్రామ వాసి ముంగి శివను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులకు సూచిస్తూ తక్షణ సహాయంగా 50,000రూ., అక్షరాల యాభై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించిన జాలే నరసింహారెడ్డి ఛైర్మన్ చిత్రియాలచైర్మన్ అనంతరం శివ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. మానవతా దృక్పథంతో స్పందించి ఈ కష్ట సమయంలో మాకు అండగా నిలబడి 50,000రూ., సహాయం అందించిన నరసింహారెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామన్నారు..!!!ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, నాగరాజ్, కృష్ణ, నరేష్, లింగరాజు, మరియు తదితరులు పాల్గొన్నారు..!

## తెలంగాణ గిరిజన ఉద్యమకారుల సమావేశం

తెలుగు కే న్యూస్ తెలంగాణ గిరిజన ఉద్యమకారులు కొన్ని సంవత్సరాల తర్వాత ఓయూ ఆర్ట్స్ క్యాంటీన్లో గిరిజన సంఘాలు ముఖ్య నాయకులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది . దీనికి అతిదురుగా లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మాజీ ట్రైకర్ చైర్మన్ డాక్టర్. బెల్లయ్య నాయక్ గారు సేవలల్ సేన జాతీయ భూక్య సంజీవ్ నాయక్ గారు. తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ గారు తెలంగాణ సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్ నాయక్ గారు తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ గారు ఎల్బీనగర్ అధ్యక్షుడు ఉంద్రాతి రవి తదితరులు కలుసుకోవడం జరిగింది . పార్టీలకు అతిథగా ముఖ్యుల సమావేశం జరిగినది



## ""ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జే.ఏ.సీ ""సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షులుగా ""పిన్నింటి దాసు నియామకం""



జనగామ నియోజకవర్గం, తెలుగు.కే.న్యూస్, (10 నవంబర్) చేర్యాల:- మంగళవారం రోజు జరిగిన కళాకారుల సమావేశంలో... ప్రముఖ తెలంగాణ ఉద్యమ కళాకారుడు, జానపద కళాకారుడు,శృతి కళాబృందం వ్యవస్థాపకుడు, ""ప్రముఖ కళాకారుడు"", కొమురవెల్లి మండలం , ""అయినాపూర్ "" గ్రామ నివాసి అయిన ""పిన్నింటి దాసు""ను ""ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ"" సాంస్కృతిక స్కృతిక విభాగం ""సిద్దిపేట జిల్లా అధ్యక్షులు""గా నియమిస్తున్నట్లు
రాష్ట్ర అధ్యక్షులు భత్తుల చంద్రం ఒక ప్రకటన లో తెలియజేశారు.
""మేమెంతో మాకంత"" అని "" మా హక్కులు "" మేము సాధించే వరకు ఇదే తీరులో ఐక్య పోరాటాలు సాగిస్తామని, అన్నారు. పిన్నింటి దాసు మాట్లాడుతూ... నాకు ఇంత మంచి, చక్కని అవకాశం, కల్పించిన రాష్ట్ర మరియు జిల్లా కమిటీ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ""ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ""లు ఎక్కడ సభలు, సమావేశాలు నిర్వహించిన అక్కడ నా ""ఆట-పాట"" ద్వారా మరింత ఉత్తేజాన్ని, నింపుతానని ""పిన్నింటి దాసు"" పేర్కొన్నారు. నా ఎన్నికకు సహకరించిన... జిల్లా అధ్యక్షులు అంబటి రాజు గౌడ్ , శ్రీనివాస్ యాదవ్,లకు మరియు నాతోటి కళాకారులు, కళాకారుల రాష్ట్ర కార్యదర్శి, కుంచం శ్రీనివాస్, యాదవ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ బుజంగం తదితర కళాకారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. సిద్దిపేట టౌన్ లో, కొమురవెల్లి , చేర్యాల,మద్దూరు ,ధూళిమిట్ట, మండలాలతో పాటు పిన్నింటి దాసు స్వగ్రామంలో కూడా కళాకారులు , కవులు ఎలికట్టే ఐలయ్య, ఘణయాది, అంబటి అంజయ్య గౌడ్, పద్య కవి ప్రభాకర్, అందే అశోక్, ఆరుట్ల బాలనరసయ్య, రాజశేఖర్, మేకల శ్రీనువాసు, రిటైర్డ్ ఉపాధ్యాయులు,పండిళ్ళ నర్సయ్య, గాయకుడు అంబాల శ్రీనివాస్ గౌడ్, పిన్నింటి సాయిలు , వలబోజు నరసింహ చారి కళాభిమానులు, తదితరులు హర్షం వ్యక్తం చేసి, దాసుకు శుభాకాంక్షలు తెలిపారు.

# రోజూ పచ్చి కొబ్బరి తింటే ఏమవుతుందో తెలుసా

మనదేశంలో కొబ్బరికాయకు పూజల్లోనే కాకుండా ఆహారంలోనూ ఎంతో ప్రాధాన్యత ఉంది. కొబ్బరి నీరు, కొబ్బరి పాలు, పచ్చి కొబ్బరి, కొబ్బరి నూనె రూపంలో దీనిని ప్రతిరోజూ మనం ఉపయోగిస్తుంటాం. రుచికి అద్భుతంగా ఉండే కొబ్బరి శరీరానికి అవసరమైన అనేక పోషకాలను, ఖనిజాలను అందిస్తుందని ఆరోగ్య నిపుణులు వెల్లడిస్తున్నారు. శరీరానికి తక్షణ హైడ్రేషన్: కొబ్బరి నీటిలో పొటాషియం, సోడియం, మెగ్నీషియం వంటి కీలకమైన ఎలక్ట్రోలైట్లు పుష్కలంగా ఉంటాయి. ఎండదెబ్బ తగలకుండా శరీరాన్ని చల్లబరచడానికి మరియు వ్యాయామం లేదా డీహైడ్రేషన్ తర్వాత కోల్పోయిన నీటి శాతాన్ని పునరుద్ధరించడానికి కొబ్బరి నీరు సహజ సిద్ధమైన ఎనర్జీ డ్రింక్‌గా పనిచేస్తుంది. కొబ్బరిలో ఉండే కొవ్వులలో మీడియం-చైన్ ట్రిగ్లిజరైడ్స్ ఉంటాయి. ఇవి శరీరంలో కొవ్వుగా నిల్వ ఉండకుండా, వెంటనే శక్తిగా మారతాయి. ఇది శరీర జీవక్రియను వేగవంతం చేసి బరువు తగ్గడానికి దోహదపడుతుంది.కొబ్బరిలో లారిక్ యాసిడ్, కాప్రిలిక్ యాసిడ్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి మన శరీరంలో యాంటీమైక్రోబయల్, యాంటీవైరల్ ఏజెంట్లుగా పనిచేస్తాయి. ఫలితంగా జలుబు, ఫ్లూ, వివిధ రకాల బాక్టీరియల్ సంక్రామ్యతల నుంచి కాపాడుతాయి. గుండె ఆరోగ్యం, కొలెస్ట్రాల్: కొబ్బరి నూనె, కొబ్బరి పాలలో ఉండే మంచి కొవ్వులు శరీరంలో హెచ్‌డిఎల్ స్థాయిలను పెంచడంలో సహాయపడతాయి. ఇది రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోకుండా నిరోధించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. పచ్చి కొబ్బరిలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను వేగవంతం చేసి మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. అలాగే, తక్కువ కార్బోహైడ్రేట్లు, ఎక్కువ ఫైబర్ ఉండటం వల్ల ఇది రక్తంలో చక్కెర స్థాయిలు ఆకస్మికంగా పెరగకుండా నియంత్రిస్తుంది. కొబ్బరిని మన రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అంతర్గత ఆరోగ్యం పెరగడమే కాకుండా, చర్మం, జుట్టు కూడా దృఢంగా, మెరిసేలా మారతాయి.

## విద్యాభివృద్ధికి సంపూర్ణ సహకారం జైపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ పాఠశాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : ఎంపీ గడ్డం వంశీకృష్ణ



జైపూర్ నవంబర్ 10 తెలుగు.కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య.జైపూర్: విద్యార్థుల విద్యాభివృద్ధికి తనవంతు సంపూర్ణ సహకారం అందిస్తానని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ తెలిపారు. జైపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలను మంగళవారం సందర్శించిన ఆయన విద్యార్థులతో ముచ్చటించి, వారి చదువులు, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాలలో నెలకొన్న తాగునీటి సమస్యతో పాటు ఉపాధ్యాయుల కొరతను ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. పాఠశాలలో ప్రస్తుతం సుమారు 340 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలుసుకున్న ఎంపీ.. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మౌలిక వసతులు, బోధనా సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.
విద్యే భవిష్యత్తుకు పునాది
ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ.. విద్య అనేది ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అని తన కాకా గడ్డం వెంకటస్వామి ఎప్పుడూ చెప్పేవారని గుర్తుచేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయవచ్చన్నారు. జైపూర్ ప్రభుత్వ పాఠశాలలో 340 మంది విద్యార్థులు చదువుతున్నారంటే ఉపాధ్యాయుల కృషి, అంకితభావం అభినందనీయమన్నారు.
విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా కష్టపడి చదవాలని, పాఠశాలకు, గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి ర్యాంకులు సాధించే దిశగా విద్యార్థులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.
విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎంపీ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే మెరుగైన వసతులు కల్పించడంతో పాటు మధ్యాహ్న భోజన పథకం ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు.
విద్యార్థుల్లో సృజనాత్మకత, నూతన ఆలోచనా విధానాన్ని ప్రోత్సహించేందుకు కాకా గ్రోత్ ఫండ్ విడుదల చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా వినూత్న ఆలోచనలు, సాంకేతిక పరిజ్ఞానం, స్టార్టప్ ఐడియాలతో ముందుకు రావాలని సూచించారు. తమలోని ప్రతిభను గుర్తించి దానిని అభివృద్ధి చేసుకుంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు.
విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చట
పాఠశాల సందర్శన సందర్భంగా ఎంపీ విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడారు. వారి భవిష్యత్ లక్ష్యాలు, చదువుపై ఆసక్తి, పాఠశాలలో ఉన్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని భరోసా కల్పించారు. విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేసి వారిని అభినందించారు.
ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వనజారెడ్డి, ఏసీపీ వెంకటేశ్వర్, సర్పంచ్ కూన భాస్కర్, డీసీసీ అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి, స్థానిక నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, అంబాలా రవీందర్‌రెడ్డి, అంబాలా సంపత్‌రెడ్డి, మంతెన లక్ష్మణ్, అరిగెల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.